# ప్రభుత్వ దవాఖానల్లో నార్మల్ డెలివరీలు పెంచాలి

● డీఎంహెచ్ఓ కోటాచలం

తిరుమలగిరి, డిసెంబర్ 7 : ప్రభుత్వ దవాఖానల్లో నార్మల్ డెలివరీల సంఖ్యను పెంచాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటాచలం వైద్య సిబ్బంది ఆదేశించారు. గురువారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బందితో పాటు గర్భిణులు, స్త్రీలకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవడంతో పాటు క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలన్నారు. ప్రభుత్వ దవాఖానల్లో గర్భిణులకు పరీక్షలు నిర్వహించడంతో పాటు చికిత్స అందించేందుకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించామన్నారు. గర్భిణులు ప్రతి నెలా ప్రభుత్వ దవాఖానల్లోనే వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రభుత్వ దవాఖానల్లోనే సాధారణ కాన్పులు అవుతున్నా యని పేర్కొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ వందన, సీహెచ్ఓ బిచ్చునాయక్, వైద్య సిబ్బంది, వివిధ గ్రామాల నుంచి వచ్చిన గర్భిణులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న డీఎంహెచ్ఓ కోటాచలం


ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డితో బీఆర్‌ఎస్ నాయకులు

## ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డికి పలువురి శుభాకాంక్షలు

నాగారం, డిసెంబర్ 7 : సూర్యాపేట ఎమ్మెల్యేగా మరోమారు విజయం సాధించిన గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిని బీఆర్‌ఎస్ నాగారం మండల నాయకులు గురువారం మండల కేంద్రంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామంలోని ఆయన ఇంట్లో కలిసి స్వీట్లు తినిపించి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ గుండగాని అంబయ్యగౌడ్, అధికార ప్రతినిధి చిల్లర చంద్రమౌళి, పొదిల రమేశ్, బీఆర్‌ఎస్ యూత్ అధ్యక్షుడు ఈదుల కిరణ్‌కుమార్, నాయకులు కూర వెంకన్న, మంచినీళ్ల మహేందర్, చిప్పలపల్లి మల్లేశ్, ఉపేందర్, బడేసాబ్, మధు, గ్రామస్తులు పాల్గొన్నారు

## విద్యార్థులకు అర్థమయ్యేలా పాఠాలు బోధించాలి

● డీఈఓ భిక్షపతి


మాట్లాడుతున్న డీఈఓ భిక్షపతి

దామరచర్ల, డిసెంబర్7 : విద్యార్థులకు అర్థమయ్యేలా ఉపాధ్యాయులు పాఠ్యాంశాలను బోధించాలని డీఈఓ బొల్లారం భిక్షపతి సూచించారు. గురువారం మండలం కేంద్రంలోని జడ్పీహైస్కూల్లో నిర్వహించిన ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులకు తొలిమెట్టు, ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులకు ఉన్నతి సమీక్ష సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయులు నిత్య విద్యార్థులుగా కొత్త విషయాలు నేర్చుకోవాలన్నారు. సమగ్ర శిక్షణ ద్వారా స్కూల్ ఎడ్యుకేషన్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని విద్యార్థుల వారీగా ప్రారంభ పరీక్ష గ్రేడ్ అప్లోడ్ చేయాలన్నారు. విద్యార్థులు అన్ని సబ్జెక్టుల్లో సమగ్రంగా నైపుణ్యం సాధించి ఏ గ్రేడ్ పొందేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. సమావేశంలో ఎంఈఓ మాలోతు బాలాజీనాయక్, నోడల అధికారి కేతావత్ సైదానాయక్, కాంప్లెక్స్ హెచ్ఎం పొలగాని పిచ్చయ్య, రిసోర్స్ పర్సన్లు సైదిరెడ్డి, గోవర్ధన్ రెడ్డి, బైరం బాలరాజు, మధుకర్ పాల్గొన్నారు.

## ఫిజియో థెరపీకి విద్యార్థులు పేర్లు నమోదు చేసుకోవాలి


ఫిజియో థెరపీ నిర్వహిస్తున్న వైద్యుడు

నూతనకల్, డిసెంబర్ 7 : ఫిజియో థెరపీ కోసం ప్రత్యేక అవసరాలు గల పిల్లలు తాము చదివే పాఠశాలల్లో పేర్లు నమోదు చేసుకోవాలని ఎంఈఓ రాములునాయక్ సూచించారు. మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో ప్రత్యేక అవసరాల పిల్లలకు ఫిజియోథెరపీపై గురువారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక అవసరాల పిల్లలకు ఫిజియోథెరపీ అందించడం ద్వారా వారిలో మనో ధైర్యాన్ని పెంచవచ్చునన్నారు. ప్రతి గురువారం ఎమ్మార్సీ భవనంలో ఫిజియోథెరపీ క్యాంపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఫిజియోథెరపీ డాక్టర్ కృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

● తాసీల్దార్ జమీరొద్దీన్


ధాన్యాన్ని పరిశీలిస్తున్న తాసీల్దార్ జమీరొద్దీన్

మాడ్గులపల్లి, డిసెంబర్ 7 : మండలంలోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని తాసీల్దార్ జమీరొద్దీన్ సూచించారు. గురువారం మండలంలోని పాములపాడు, ఆగామోత్కూర్, చిరుమర్తి గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు కాంటా వేసి మిల్లులకు తరలించాలని ఆదేశించారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ధాన్యం తడవకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఇప్పటి వరకు ధాన్యం కాంటా ఎంత వరకు పూర్తి చేశారనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. లారీల సమస్య ఉంటే తమకు సమాచారం అందించాలని సూచించారు. ఆయన వెంట ఆర్ఐ అక్తర్‌అలీ, ఏపీఎం నిజామొద్దీన్ ఉన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

నూతనకల్, డిసెంబర్ 7 : గ్రామీణ ప్రాంతాల్లో బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీఎఫ్ మండల ఇన్‌చార్జి చిప్పెలపల్లి రవి కోరారు. గురువారం మండలంలోని మాచనపల్లి గ్రామంలో సంఘం ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలనపై కిశోర బాలికలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల చిన్న తనంలోనే వారు కుటుంబ భారం మోయాల్సి రావడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. బాలికలకు 18 ఏండ్లు, బాలురకు 21ఏండ్లు వచ్చే వరకు వివాహం చేయకూడదని సూచించారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతుంటే అధికారులకు సమాచారం అందించాలని కోరారు. కార్యక్రమంలో విజయ, ధనమ్మ, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## 108లో ప్రసవం

మోత్కూరు, డిసెంబర్ 7 : మోత్కూరు మున్సిపాలిటీకి చెందిన పి విజయలక్ష్మి రెండో కాన్పు కోసం గురువారం స్థానిక పీహెచ్‌సీకి వెళ్లింది. అక్కడే పురిటి నొప్పులు రావడంతో ఆశ వర్కర్ బైరు అనిత 108 వాహనానికి సమాచారం అందించి, అదే వాహనంలో నల్లగొండ ప్రభుత్వ దావఖానకు తరలించింది. మార్గ మధ్యంలో నార్కట్‌పల్లి సమీపంలో విజయలక్ష్మికి పురిటి నొప్పులు అధికం కావడంతో 108 సిబ్బంది ఆశవర్కర్ సహకారంతో వాహనంలోనే కాన్పు చేశారు. విజయలక్ష్మి మగబిడ్డకు జన్మనివ్వగా తల్లీబిడ్డను నల్లగొండలోని మాతా శిశుకేంద్రానికి తరలించారు. తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నారని 108 సిబ్బంది శశికిరణ్, లాధినేని సోమేశ్వర్ తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

మునగాల, డిసెంబరు 7: రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. విజయరాఘవపురం గ్రామానికి చెందిన పస్తం శ్రీను(47) ఈ నెల 3న బైక్‌పై మోతె నుంచి స్వగ్రామానికి వస్తుండగా మార్గమధ్యంలో నాగార్జుననగర్ సమీ పంలో ఎదురుగా వచ్చిన మరో బైక్ ఢీ కొట్టింది. దాంతో శ్రీనుకు తీవ్ర గాయాలు కావడంతో స్థానిక ఏరియా ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ ఉస్మానియా వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ శ్రీను గురువారం మృతి చెందాడు. మృతుడి శ్రీను బావమర్ది సైదులు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లోకేశ్ తెలిపారు.

# గర్భిణులు పోషకాహారం తీసుకోవాలి

● డీడబ్ల్యూఓ కృష్ణవేణి

మిర్యాలగూడ, డిసెంబర్ 7: గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పోషకాహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని డీడబ్ల్యూఓ కృష్ణవేణి అన్నారు. గురువారం పట్టణంలోని వాసవీభవన్‌లో మహిళలకు పోషకాహారం, సాధికారత, లింగ నిర్ధారణ, భ్రూణహత్యలు వంటి వాటిపై అవగాహన కల్పించి మాట్లాడారు. బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఎవరైనా బాల్యవివాహాలు జరిపిస్తున్నట్లు తెలిస్తే వెంటనే హెల్ప్ లైన్ నంబర్లకు సమాచారం అందించాలన్నారు. లింగ నిష్పత్తి పెరుగుదలపై అధికారులు దృష్టి సారించాలన్నారు. బాలికల పట్ల ఎవరైనా అసభ్యం కరంగా ప్రవర్తిస్తే వెంటనే 100 నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీడీపీఓ మమత, డీహెచ్‌ఈడబ్ల్యూ సునీత, పోషన్ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ సతీశ్, సూపర్‌వైజర్లు రేవతి, లీలాకుమారి, మాధవి, రాధిక, నజీమాబేగం, పద్మ, సుశీల, జ్యోతి, డీపీఏ సైదమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీడబ్ల్యూఓ కృష్ణవేణి

## మిల్లర్లు సీఎంఆర్ లక్ష్యాన్ని పూర్తి చేయాలి

● అదనపు కలెక్టర్ శ్రీనివాస్

నీలగిరి, డిసెంబర్ 7 : ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం మేరకు సీఎంఆర్ డెలివరీ పూర్తి చేసి ఎఫ్‌సీఐకి అప్పగించాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జె. శ్రీనివాస్ రైస్ మిల్లర్లను ఆదేశించారు. గురువారం తన కార్యాలయంలో పౌరసరఫరాలశాఖ అధికారులు, రైస్ మిల్లర్ల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. 2022-23 వానకాలం సీజన్‌లో ఇచ్చిన ధాన్యానికి సంబంధించిన సీఎంఆర్‌ను ఇంకా కొంతమంది మిల్లర్లు పూర్తి చేయలేదని, వారంతా వెంటనే పూర్తి చేయాలని సూచించారు. వానకాలం టార్గెట్ పూర్తి చేసిన మిల్లర్లు యాసంగికి సంబంధించిన సీఎంఆర్ డెలివరీని వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ విషయమై రైస్ మిల్లర్లను అధికారులు అప్రమత్తం చేస్తూ తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో డీఎస్ఓ వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల సంస్థ మేనేజర్ నాగేశ్వరావు, రైస్ మిల్లర్ల ప్రతినిధులు యాదగిరి, భద్రాద్రి, వెంకటేశ్వర్లు, కిరణ్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్